manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 210 | సోమవారం | 27.01.2025

# నలిగిన వలస జీవులు

- లారీ నుంచి ఆటోలపై జారిపడిన ఇనుపరాడ్లు
- నలుగురి మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

వారంతా ఒకే కుటుంబం.. బతుకు దెరువు కోసం సొంతూరు వదిలి ఐదు రోజు కింద వలస వచ్చారు. కూలీ పనులు చేసుంటూ జీవించే వారిపైకి లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది.. రెప్పపాటు జరిగిన ఈ ప్రమాదంలో ఇనుప రాడ్లకింద ఆ వలస జీవులు నలిపోయారు. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం మామునూరు సమీపంలో విషాద ఘటన జరిగింది.

*- మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి*

4 లో








ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పైకి కోడిగుడ్డు విసురుతున్న కాంగ్రెస్ కార్యకర్త

## ఎర్రకుంట తండాలో

# లొల్లి లొల్లి

### కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ఘర్షణ
- ఇరువర్గాల మధ్య తోపులాట.. పోలీసుల లాఠీచార్జ్
- మంత్రి పొంగులేటి పర్యటన రద్దు.. ఎమ్మెల్యే పల్లా అరెస్టు

3లో..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం రెండు పార్టీ మధ్య చిచ్చుపెట్టింది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ బాహాబాహీకి దిగిడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. చేసేది లేక పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీలు లాఠీలకు పని చెప్పారు. దీంతో ప్రశాంతంగా జరగాల్సిన కార్యక్రమం కాస్తా రణరంగంగా మారి పలువురికి గాయాలయ్యాయి. జనగామ జిల్లాలోని ఎర్రకుంట తండాలో జరిగిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా రిపబ్లిక్ డే
- వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

4 లో












# ఘనంగా రిపబ్లిక్ డే

రిపబ్లిక్ డే వేడుకలను జనగామ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో భాగంగా కలెక్టర్ రిజ్వాన్ ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర సంబురాల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. వేడుకల సందర్భంగా పోలీసులు కలెక్టర్‌కు గౌరవ వందనం సమర్పించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందిరినీ అలరించాయి. - మన చౌరాస్తా, జనగామ టౌన్



























Local News





ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పైకి కోడిగుడ్డు విసురుతున్న కాంగ్రెస్ కార్యకర్త

# ఎర్రకుంట తండాలో లొల్లి లొల్లి

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ఘర్షణ
- ఇరువర్గాల మధ్య తోపులాట.. పోలీసుల లాఠీచార్జ్
- మంత్రి పొంగులేటి పర్యటన రద్దు.. ఎమ్మెల్యే పల్లా అరెస్టు

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం రెండు పార్టీ మధ్య చిచ్చుపెట్టింది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ బాహాబాహీకి దిగిడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. చేసేది లేక పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీలు లాఠీలకు పని చెప్పారు. దీంతో ప్రశాంతంగా జరగాల్సిన కార్యక్రమం కాస్తా రణరంగంగా మారి పలువురి గాయాలయ్యాయి. జనగామ జిల్లాలోని ఎర్రకుంట తండాలో జరిగిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.**

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

**తెలంగాణ ప్రభుత్వం** ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలను ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని ప్రతి మండలంలో వంద శాతం లబ్ధిదారులు ఎంపికైన ఒక గ్రామంలో ఈ పథకాలను ప్రారంభించాలని నిర్ణయించారు. అందులో భాగంగా జనగామ మండలంలోని ఎర్రకుంట తండాను అధికారులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదివారం మధ్యాహ్నం మంత్రి రావాల్సింది. అయితే మంత్రి రాకకంటే ముందే స్థానిక ఎమ్మెల్యే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అక్కడి చేరుకోవడంతో కాంగ్రెస్ నాయకులు 'పల్లా గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. 'నేను స్థానిక ఎమ్మెల్యేగా ఇక్కడికి వచ్చా.. సభ సజావుగా సాగేలా సహకరించాలి..' ఎమ్మెల్యే పల్లా కోరినా కాంగ్రెస్ లీడర్లు తగ్గకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు సైతం 'కాంగ్రెస్ డౌన్ డౌన్.. సీఎం డౌన్ డౌన్..' అంటూ నినాదాలు అందుకున్నారు. అంతే ఒక్కసారిగా అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోటాపోటీ నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఎమ్మెల్యేపైకి కుర్చీలు, కోడిగుడ్లు విసరడంతో న్యూస్ కవరేజీకి వెళ్లిన జర్నలిస్ట్ కాసాని ఉపేందర్ కంటికి తీవ్ర గాయమైంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. దొరికిన వారిని దొరికినట్టు చితకబాదడంతో పలువురికి గాయాలయ్యాయి. మరో వైపు డీసీపీ రాజమహేంద్ర నాయక్ పల్లాను అరెస్టు చేసి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. కాగా, గొడవ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాతో పాటు అడిషనల్ కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికాలు అక్కడి నుంచి మధ్యలో వెళ్లిపోయారు. కాగా గాయపడిన జర్నలిస్ట్ ఉపేందర్‌ను ఇరు పార్టీల నేతలు వేరువేరుగా పరామర్శించారు.

### పొంగులేటి పర్యటన రద్దు..

ఎర్రకుంటతండా వద్ద జరిగిన లాఠీచార్జి నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటలనను అర్థాంతరంగా రద్దు చేసుకున్నారు. ధర్మసాగర్‌లో కార్యక్రమం ముగించుకుని జనగామ వస్తున్న ఆయన నేరుగా హైదరాబాద్ వెళ్లిపోయారు. లాఠీచార్జి అనంతరం పరిస్థితి అదుపులోకి రావడంతో అధికారులు కార్యక్రమాన్ని మమ అనిపించారు.

## ప్రశ్నిస్తే లాఠీచార్జా..?

### – మాజీ మంత్రి హరీశ్‌రావు



జనగామ జిల్లా ఎర్రగుంట తండాలో జరిగిన పోలీస్ లాఠీచార్జ్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. లాఠీలు విరిగేలా, రక్తాలు వచ్చేలా పోలీసులు విరుచుకు పడడం దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్, 8 మంది వార్డు సభ్యులపై పోలీసుల దురాగతం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని హరీష్ రావు విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజాపీడనమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అడిగితే లాఠీచార్జీలు, ప్రశ్నిస్తే అరెస్టులు జరుగుతున్నాయని, ఎన్ని రోజులు నిర్బంధాలు, పోలీస్ పహారాలతో ప్రభుత్వాన్ని నడుపుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ పాలనను మరోసారి గుర్తు చేస్తున్నారని హరీష్ రావు అన్నారు.



లాఠీచార్జ్‌లో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త



### జనగామ సీఐ వీరంగం : బీఆర్ఎస్

ఎర్రకుంట తండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణను అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు శత విధాల ప్రయత్నించారు. అయితే జనగామ సీఐ దామోదర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపైనే తన ప్రతాపం చూపించారని ఆ పార్టీ వర్గాలు ఆరోపించాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను విడిచి పెట్టి కావాలనే బీఆర్ఎస్ నాయకులపై లాఠీచార్జ్ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## ▪ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాంతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం జిల్లా ప్రగతిపై సందేశాన్ని వివరించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో



అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ ప్రతిభ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 64 కోట్ల 9 లక్షల చెక్కును, స్త్రీనిధి కింద రూ. 6 కోట్ల 30 లక్షల చెక్కులను మహిళలకు అందజేశారు. అనంతరం పోలీస్, వైద్య, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవన, చేనేత, పౌరసరఫరాలు, వ్యవసాయ, అటవీ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్య శాఖ, విద్యా శాఖ, పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ఎక్సైజ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీసీపీ, ఏఎస్పీ సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీసీఎస్ఓ సరస్వతి, డీఈఓ రమేష్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



పాలకుర్తిలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




బచ్చన్నపేట మండల రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు, కార్యాలయ సిబ్బంది



పాలకుర్తిలో...



పాలకుర్తిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ మహేందర్ రెడ్డి




జనగామలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు



# దాడుల సంస్కృతి కాంగ్రెస్ దే..

- మరోసారి జనగామలో రుజువైంది
- మీడియా అని కూడా చూడకుండా కొట్టారు..
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** దాడులు చేయడం కాంగ్రెస్ నైజం.. ఇది ఈ రోజు జనగామలో మరోసారి రుజువైందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నియోజకవర్గ ఎమ్మెల్యే అక్కడికి పోయాను తప్ప గొడవల కోసం కాదన్నారు. తనపై దాడి చేసేందుకు వచ్చిన వారిలో ఒక్కరూ కూడా ఆ గ్రామస్తులు లేరని, జనగామ మండలం వారు అసలు కాదని.. బయట నుంచి వచ్చిన తాగుబోతులని ఆరోపించారు. తమపై దాడి చేసినా భయపడకుండా అక్కడే ఉంటే మమ్ముల్ని డీసీపీ అరెస్ట్ చేసి తీసుకువచ్చారన్నారు. నియోజకవర్గం 127గ్రామాల్లో దరఖాస్తు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుతో పాటు అన్ని పథకాలు ఇవ్వాలని, ఇచ్చేదాక వదిలిపెట్టేది లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైలుకూ పంపిన భయపడం అన్నారు. మీడియా, నాయకుల మీద ఎవరైతే అక్రమంగా లాఠీచార్జి చేసి తలలు పగులగొట్టారో వారి మీద చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్న.. పట్టించు కోని యెడల కోర్టు, న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు.


### కార్యకర్తలకు ధన్యవాదాలు..

కాంగ్రెస్ దాడిలో తనకు దెబ్బలు తగలకుండా కాపాడిన కార్యకర్తలకు అందరికీ చేతులెత్తి నమస్కారం తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు. ఈ దాడిలో చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయని, ఇప్పటికే దాడిలో గాయపడిన 15 మందిని హాస్పిటల్ లో చూపించామన్నారు. భవిష్యత్ లో కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

# నలిగిన వలస జీవులు

- లారీ నుంచి ఆటోలపై జారిపడిన ఇనుపరాడ్లు
- నలుగురి మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి :** వారంతా ఒకే కుటుంబం.. బతుకు దెరువు కోసం సొంతూరు వదిలి వలస వచ్చారు. రోజువారి కూలీ పనులు చేసుంటూ జీవిస్తున్న వారిపైకి లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది.. రెప్పపాటు జరిగిన ఈ ప్రమాదంలో ఇనుప రాడ్లకింద ఆ వలస జీవులు నలిపోయారు. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం మామునూరు సమీపంలో జరిగిన ఈ విషాద ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్య ప్రదేశ్ రాష్ట్ర భోపాల్‌కు చెందిన సంతోష్ చౌహాన్ (48) కుటుంబం బతుకు దెరువు కోసం ఐదు రోజుల కింద వరంగల్‌కు వచ్చారు. వ్యవసాయ పని ముట్లు చేసి జీవనం సాగించే సంతోష్ చౌహాన్ ఆదివారం కుమార్తెలు ఆర్తి చౌహన్ (20), కిరణ్ చౌహన్ (12), కుమారులు కన్నా చౌహన్ (7), ముఖేశ్, భార్య చామాబాయితో కలిసి వరంగల్ వైపు ఆటో వెళ్తున్నారు. అదే సమయంలో ఇనుప రాడ్ల లోడ్ ఓ లారీ పక్క నుంచి ఓవర్ టేక్ చేస్తూ వెళ్లింది. ఈ క్రమంలో లారీలో ఉన్న రాడ్లు జారీ



పక్క నుంచి వెళ్తు రెండు ఆటోపై పడ్డాయి. అంతే రెప్పపాటులో జరిగి ఈ ప్రమాదంలో ఆర్తి చౌహన్, కిరణ్ చౌహన్ అక్కడికక్కడే చనిపోగా కన్నా చౌహన్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. సంతోష్ చౌహాన్ భార్య చామా భాయ్, కొడుకు ముఖేష్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్నారు. వరంగల్ కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన ఆటో డ్రైవర్ రాపర్తి సాగర్‌పై ఇనుపరాడ్లు పడటంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జుయ్యాయి. మరో ఆటో డ్రైవర్ ఐనవోలు మండలం పున్నేలు గ్రామానికి చెందిన మహమ్మద్ షకిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా, ప్రమాద బాధితులను ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరామర్శించారు.

# మన సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి



## చిన్న జీయర్ స్వామి

**జనగామ, మన చౌరాస్తా :** భగవంతుడిపై ప్రతి ఒక్కరూ నమ్మకం ఉంచి సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడాలని శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం ఆలయంలో ఆచార్య వరివశ్య ద్రావిడ ప్రబంధ వేద సిద్ధాంత పురస్కారాల సమర్పణ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆస్థాన సిద్ధాంతి కృష్ణమాచార్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువైన వరాహస్వామి వారికి బంగారు కిరీటం సమర్పించారు. అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మొదట 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ అగ్రదేశాల నాయకులు సైతం భగవంతునిపై నమ్మకం ఉంచారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన చెందినప్పటికీ అది భగవంతుడికి ప్రత్యామ్నాయం కాదన్నారు. చిన్నపిల్లలు మొదలుకొని ప్రతి ఒక్కరూ మన దేశ సనాతన ధర్మాన్ని తెలుసుకుని అనుగుణంగా జీవిస్తే స్వామివారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ మనపై ఉంటాయని అన్నారు. అందుకే వరివస్య లాంటి కార్యక్రమాలను సమాజంలో నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ధర్మాన్ని తెలుసుకోవడానికి వీలవడంతో పాటు అనుసరించడానికి వీలవుతుందన్నారు. అనంతరం ఆయా రంగాల్లో ఆచార్యులకు ద్రవిడ ప్రబంధవేద సిద్ధాంత పురస్కారాలను అందజేసి మంగళ ఆశీస్సులు అందించారు. కార్యక్రమానికి తరలివచ్చిన భక్త సందోహానికి తీర్థ ప్రసాదలను అందచేసి శుభ ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు, హైదరాబాద్, విజయవాడ, చెన్నై నగరాల నుంచి వచ్చిన పండితులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్రం చెందిన సీనియర్ జర్నలిస్ట్ కన్నా పరశురాములు, కొత్తూరు వాసు, మినుకురి మహేందర్ రెడ్డి, పజ్జూరి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ నారాయణ ఆశయ సాధనకు పోరాడుదాం

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట మావో



**చేర్యాల, మనచౌరాస్తా :** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధన కోసం ముస్త్యాల గ్రామ కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజా సమస్యల సాధన కోసం అంకిత భావంతో పోరాడాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కొంగరి నారాయణ గారి 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున ముస్త్యాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నాడు స్వాతంత్రం కోసం, దున్నే వానికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కావాలని, దొరల జమీందారుల ఆగడాలు అణిచివేయ బడాలని, నైజాం ప్రభువు గద్దె దిగి తెలంగాణ ప్రాంతం భారత ప్రభుత్వంలో విలీనం కావాలని, తెలంగాణకు విముక్తి జరగాలని, రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని నాటి ఎర్ర జెండా ఆంధ్ర మహాసభ కర్తవ్యాన్ని నిర్వర్తించిన కామ్రేడ్ కొంగరి నారాయణ త్యాగం వెలకట్ట లేనిదని వేలాది ఎకరాల భూములను పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, వృత్తిదారులకు దక్కే విధంగా నాటి ప్రజలను చైతన్య పర్చి నీ బంచన్ దొర కాళ్ళు మొక్కుతా అని అర్తించే దీనులను ఏకంచేసి భరతలను,ఒడిసెలను, బందూకుల ను అందించి ఎర్ర జెండా నాయకత్వంలో పేదలు సాధించుకున్న భూములపై నేటి ప్రభుత్వాలు కన్నేసి పరిశ్రమల పేరుతో లాకొనే ప్రయత్నాలు చేస్తున్నాయని,నేడు ప్రవేటికరణ పేరుతో దేశ సంపదను బడా భూస్వామ్య పెట్టుబడి దారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్ట బెట్టుతుఉన్నాయని పేదలకు కనీస విద్యా, వైద్యం, ఇల్లు, ఉపాధి కి దూరం చేస్తున్నాయని ,అనేక మంది పేదలు అర్ధాకలితో అలమటిస్తూ ఉన్నారని,నేడు సాగుతున్న ఈ దుర్మార్గమైన వ్యవస్థకు వేతిరేకంగా అందరూ సమానంగా శాంతి, సౌఖ్యా లతో జీవించే విధంగా కామ్రేడ్ కొంగరి నారాయణ కోరుకొన్న సమ సమాజ స్థాపన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్ ,శాఖ కార్యదర్శులు ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, పార్టీ సభ్యులు కొంగరి కృష్ణమూర్తి, కొంగరి చంద్ర మజూందార్, మైసంపల్లి రాహుల్, చింతకింది దానల్, కర్రే సత్తయ్య, యాదారం బ్రహ్మయ్య, తరిగొప్పుల సహదేవులు, కొంగరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన పథకాల ప్రారంభం

**పాలకుర్తి , మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తీగారం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ పథకాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. లబ్ధిదారుకు వారు పంపిణీ పత్రాలను అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న అన్నారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ పద్మశ్రీ రావడం హర్షణీయం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడాన్ని హర్షిస్తూ బచ్చన్నపేటలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సేవకు పద్మశ్రీ దక్కిందని, 40 ఏళ్ల ప్రజా జీవితనికి, 30 ఏళ్ల సామాజిక ఉద్యమనికి దక్కిన ఘనత ఇది అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగ రావు మాదిగ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, బేడా బుడగ జంగం మండల అధ్యక్షులు సిరిపాటి రాందాస్, బీజేపీ సీనియర్ నాయకులు పెండెం నగేష్, అల్వాల అనిల్, అల్వాల అజయ్, నిఖిల్, అఖిల్, పైస భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలకు బల్లాల అందజేత

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు ఉన్నత పాఠశాలకు ఓ ప్రముఖ కంపెనీ చేయితనందించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన మైక్రో ప్యాక్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ ప్రతినిధులు 25 బల్లాలను బడికి అందజేశారు. వీటి విలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుందని కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మాజీ ఎంపిటిసి బెల్లి దేవేందర్, ఎల్లయ్య, ఆర్తి పరాంకుశం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

